సాక్షి
తిరుపతి
బుధవారం । 5 । జూన్ । 2024



కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన కాలభైరవస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. - 2లో



ప్రగతి రథం

తిరుపతి సెంట్రల్ బస్టాండ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఆదాయం రోజుకు రూ.1.6 కోట్లకు పెరిగింది. - 2లో



బడి బస్సు భద్రమేనా?

ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల బస్సులు ఫిట్‌లెస్‌గా తయారయ్యాయి. వీటిపై అధికారులు దృష్టి సారించాల్సి ఉంది. - 2లో

న్యూస్‌రీల్

శ్రీవారి దర్శనానికి 12 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. క్యూకాంప్లెక్స్‌లో 12 కంపార్ట్‌మెంట్లు నిండాయి. సోమవారం అర్ధరాత్రి వరకు 76,362 మంది స్వామివారిని దర్శించుకోగా.. 33,902 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.86 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 12 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

ఆర్టీసీ వైస్ చైర్మన్ పదవికి రాజీనామా

శ్రీకాళహస్తి: ఆర్టీసీ వైస్ చైర్మన్ పదవికి మిద్దెల హరి మంగళవారం రాజీనామా చేశారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఓటమి తనను బాధించిందని, అందుకే రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

ప్రశాంతంగా ఎన్నికల కౌంటింగ్




సిబ్బందితో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు కరచాలనం

తిరుపతి అర్బన్: ఎన్నికల కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మంగళవారం ఓ ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. ఎలక్షన్ ప్రక్రియలో సుమారు ముప్పై వేల మంది వివిధ స్థాయిలోని రిటర్నింగ్ అధికారులు, బూత్ లెవెల్ స్థాయి నుంచి పోలింగ్ ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు, నోడల్ అధికారులు తదితరల సహకారంతో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్టు తెలిపారు. ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులతో సమావేశం నిర్వహించినట్టు వెల్లడించారు. అందువల్లే ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్ జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజు, మరుసటి రోజు జరిగిన ఘటనల నేపథ్యంలో మరింత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎస్పీ, సీఏపీఎఫ్ తదితరులతో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్టు పేర్కొన్నారు. ప్రశాంతంగా కౌంటింగ్ నిర్వహణకు కృషి చేసిన పోలీస్ యంత్రాంగానికి వారు ధన్యవాదాలు తెలియజేశారు.



పోలీసు సిబ్బందితో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

పార్లమెంట్ నియోజకవర్గాల విజేతలు




తిరుపతి (వైఎస్సార్‌సీపీ)
మద్దిల గురుమూర్తి
లభించిన ఓట్లు 6,32,228
మెజారిటీ 14,569



చిత్తూరు (టీడీపీ)
దగ్గుమళ్ల ప్రసాదరావు
లభించిన ఓట్లు 7,78,071
మెజారిటీ 2,20,429

అసెంబ్లీ నియోజకవర్గాల విజేతలు



కుప్పం(టీడీపీ)
నారా చంద్రబాబునాయుడు
లభించిన ఓట్లు 2,03,367
మెజారిటీ 48,006



పుంగనూరు(వైఎస్సార్‌సీపీ)
పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
లభించిన ఓట్లు 2,09,674
మెజారిటీ 6,095



తిరుపతి(జనసేన)
ఆరణి శ్రీనివాసులు
లభించిన ఓట్లు 1,91,557
మెజారిటీ 60,255



సూళ్లూరుపేట(టీడీపీ)
నెలవల విజయశ్రీ
లభించిన ఓట్లు 2,01,179
మెజారిటీ 28,362



చిత్తూరు (టీడీపీ)
గురజాల జగన్‌మోహన్
లభించిన ఓట్లు 1,67,789
మెజారిటీ 14,604



చంద్రగిరి(టీడీపీ)
పులివర్తి నాని
లభించిన ఓట్లు 2,51,788
మెజారిటీ 42,557



శ్రీకాళహస్తి(టీడీపీ)
బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి
లభించిన ఓట్లు 2,06,914
మెజారిటీ 41,979



వెంకటగిరి(టీడీపీ)
కురుగొండ్ల రామకృష్ణ
లభించిన ఓట్లు 1,96,986
మెజారిటీ 15,454



గూడూరు(టీడీపీ)
పాశం సునీల్ కుమార్
లభించిన ఓట్లు 1,93,430
మెజారిటీ 19,915



నగరి(టీడీపీ)
గాలి భానుప్రకాష్
లభించిన ఓట్లు 1,78,530
మెజారిటీ 45,004



పూతలపట్టు(టీడీపీ)
మురళీమోహన్
లభించిన ఓట్లు 1,95,018
మెజారిటీ 15,634



సత్యవేడు(టీడీపీ)
కోనేటి ఆదిమూలం
లభించిన ఓట్లు 1,83,686
మెజారిటీ 3,315



జీడీ నెల్లూరు(టీడీపీ)
థామస్
లభించిన ఓట్లు 1,83,221
మెజారిటీ 26,011



పలమనేరు(టీడీపీ)
అమరనాథరెడ్డి
లభించిన ఓట్లు 2,36,556
మెజారిటీ 20,122

కూటమిదే పైచేయి

ప్రశాంతంగా ముగిసిన కౌంటింగ్

- జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థుల విజయం
- తిరుపతి ఎంపీ స్థానం వైఎస్సార్‌సీపీ కైవశం
- సంబరాల్లో మునిగితేలిన శ్రేణులు

తిరుపతి సిటీ/రేణిగుంట:జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగింది. 22 రోజుల పాటు ఎన్నికల ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురు చూసిన ప్రజల ఎదురుచూపులకు తెరపడింది. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక ఎంపీ స్థానానికి తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో మంగళవారం ఉదయం 8గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. తొలుత పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును ప్రారంభించిన అధికారులు 8.30 గంటల నుంచి ఈవీఎంల కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ప్రతి నియోజకవర్గానికి 14 నుంచి 22 టేబుళ్లను ఏర్పాటు చేసి రౌండ్ల వారీగా లెక్కింపు చేపట్టారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు పోటాపోటీగా పోరాడి ఓటమి చెందారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఓటర్లు వైఎస్సార్ సీపీ వైపు మొగ్గుచూపినట్లు గణాంకాల్లో స్పష్టంగా బయటపడింది.

ప్రజల వెంటే ఉంటా

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఓట్లు వేసిన ప్రతి ఒక్క ఓటరుకు ధన్యవాదాలు. నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు. మీరిచ్చిన ఈ విజయాన్ని నేను జీవితంలో మరిచిపోలేను. పేదల పక్షాన నిలబడి పార్లమెంట్‌లో సమస్యలపై ప్రజా గళం వినిపిస్తా. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం మేరకు పేదల వెన్నంటే ఉంటా. ప్రజలకిచ్చిన హామీల అమలు కోసం నిరంతరం పోరాడుతా.

– మద్దిల గురుమూర్తి, తిరుపతి ఎంపీ

తిరుపతి ఎంపీ వైఎస్సార్ సీపీ.. టీడీపీకి చిత్తూరు ఎంపీ

- సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకున్న డాక్టర్ మద్దిల గురుమూర్తి
- 14,569 ఓట్ల మెజారిటీతో గెలుపు
- ప్రతి రౌండ్‌లోనూ స్పష్టమైన ఆధిక్యం

తిరుపతి సిటీ: తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి మరోసారి విజయకేతనం ఎగురవేశారు. తిరుపతి శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో 20రౌండ్ల లెక్కింపు ప్రక్రియ పూర్తవగా.. ప్రతి రౌండ్‌లోనూ ఆయన తన సమీప బీజేపీ అభ్యర్థి వరప్రసాద్‌పై స్పష్టమైన మెజారిటీని కనబరిచారు. మద్దిల గురుమూర్తికి 6,32,228 ఓట్లు పోలవగా, బీజేపీ అభ్యర్థి వరప్రసాద్‌కు 6,17,659 ఓట్లు పోలయ్యాయి. దీంతో ఎంపీ మద్దిల గురుమూర్తి 14,569 మెజారిటీతో గెలుపొందినట్లు అధికారులు డిక్లరేషన్ అందజేశారు.



జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా డిక్లరేషన్ అందుకుంటున్న తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి



జిల్లా ఎన్నికల అధికారి షణ్మోహన్ చేతులమీదుగా డిక్లరేషన్ అందుకుంటున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్‌రావు

తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ ఫలితాలు

అభ్యర్థి పేరు	పార్టీ	పోలైన ఓట్లు
1 మద్దిల గురుమూర్తి	వైఎస్సార్ సీపీ	6,32,228
2. వి.వరప్రసాద్ రావు	బీజేపీ	6,17,659
3. చింతా మోహన్	కాంగ్రెస్ పార్టీ	65,523
4. పి.గుర్రప్ప	బీఎస్‌పీ	10,506
5. కె.ప్రభాకర్	ఇండిపెండెంట్	5,802
6. ఎం.ఉమాదేవి	జనతా కాంగ్రెస్	5,425
7. అల్లం రాజ	ఇండిపెండెంట్	4,970
8. జి.విజయకుమార్	లిబరేషన్ కాంగ్రెస్	4,302
9. పి.అంజయ్య	రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా	3,666
10. నవీన్ గుప్త	ఇండిపెండెంట్	1,731

చిత్తూరు పార్లమెంట్ ప్రధాన పార్టీ అభ్యర్థుల వారీగా ఫలితాలు

దగ్గుముళ్ల ప్రసాదరావు (టీడీపీ)	7,78,071
ఎన్.రెడ్డెప్ప (వైఎస్సార్‌సీపీ)	5,57,592
ఎం.జగపతి (కాంగ్రెస్)	30,150
విజయకుమార్ (బీఎస్పీ)	13,511
నోటా	11,976

సాక్షి, చిత్తూరు/చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగింది. 22 రోజుల పాటు ఎన్నికల ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురు చూసిన ప్రజల ఎదురుచూపులకు తెరపడింది. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక ఎంపీ స్థానానికి చిత్తూరు సమీపంలోని ఎస్వీ సెట్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఉదయం 8గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. తొలుత పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును ప్రారంభించిన అధికారులు 8.30 గంటల నుంచి ఈవీఎంల కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించారు. కౌంటింగ్ ప్రక్రియ మంగళవారం ఉదయం ప్రారంభించారు. తొలుత ఉదయం 8 గంటల నుండి పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించారు. 8.30 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుతో పాటు ఈవీఎం ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. ప్రతి రౌండ్‌లోనూ లెక్కింపు ప్రక్రియ ఉత్కంఠగా సాగింది. తొలుత ఫలితం చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం వెలువడింది. ఆ తర్వాత గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం, నగరి, పుంగనూరు నియోజకవర్గాల ఫలితాలు ప్రకటించారు. ఎన్నికల ఫలితాల్లో టీడీపీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంది. జిల్లాలోని ఒక పార్లమెంట్, మరో ఆరు శాసన సభ స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. ఇక వైఎస్సార్‌సీపీ తరుపున పుంగనూరులో పోటీ చేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గెలుపొందారు. విజేతలకు ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు డిక్లరేషన్ ఫారమ్స్ అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఓటర్లు వైఎస్సార్ సీపీ వైపు మొగ్గుచూపినట్లు గణాంకాల్లో స్పష్టంగా బయటపడింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ను జిల్లా ఎన్నికల అధికారి షణ్మోహన్, చిత్తూరు ఆర్‌ఓ శ్రీనివాసులు, ఎస్పీ మణికంఠ పకడ్బందీగా పర్యవేక్షించారు. ఎలాంటి సమస్యలు లేకుండా కౌంటింగ్ ప్రక్రియను ముగించారు.



స్ట్రాంగ్ రూం తలుపును తెరుస్తున్న దృశ్యం, చిత్రంలో జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్, కమిషనర్ అదితిసింగ్, ఇతర అధికారులు



సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌లో భాగంగా తిరుపతి శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో ఓట్లను లెక్కిస్తున్న సిబ్బంది



స్ట్రాంగ్ రూంలో ఈవీఎంలు



కౌంటింగ్ కేంద్రానికి వెళ్లే అభ్యర్థుల వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

అందరి అభిమతం..

పర్యావరణహితం

- ప్రతి ఒక్కరూ భాగస్వాములవుదాం
- సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధిద్దాం
- నేటి నుంచి పాఠశాలల్లో పర్యావరణంపై అవగాహన
- విద్యార్థి దశ నుంచే చైతన్యం

తిరుపతి ఎడ్యుకేషన్: దేశంలో అభివృద్ధి పెరిగే కొద్దీ పుడమి తల్లికి కష్టాలు తప్పడం లేదు. ప్రకృతిని పాడు చేయడంతో నింగి, నేల, గాలి కలుషితమవుతున్నాయి. నేడు భూతాపమే దీనికి నిదర్శనం. ఆధునికత ఎక్కువయ్యే కొద్దీ మనుషుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. ఓ వైపు ప్లాస్టిక్ వ్యర్థాలు, మరో వైపు మందుల తయారీతో పాటు చెట్లను నరకడం, ఏసీల విపరీత వాడకంతో వాతావరణ కాలుష్యం రెట్టింపు అవుతోంది. వీటన్నింటి పరిణామాలతో భూతాపం నానాటికీ పెరిగి సకాలంలో వర్షాలు కురవడం లేదు. ఉన్నట్టుండి విపత్తులు చోటుచేసుకోవడంతో భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ పరిధి వరకు పుడమి తల్లిని కాపాడుకునేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఇందుకు సంబంధించి ప్రపంచ వ్యాప్త ఉద్యమం ఊపందుకుంది. ఏటా జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి అనుబంధంగా ఇంటర్ ప్యానల్ ఇన్ క్లైమేట్ చేంజ్ (ఐపీసీసీ) పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించింది. అందులో భాగంగా పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులను చైతన్యం చేసేందుకు పొల్యూషన్ బోర్డు, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, అటవీ, విద్యాశాఖల సంయుక్త ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో ఈ నెల 5 నుంచి 19వ తేదీ వరకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనుంది.



షెడ్యూల్ ఇలా..

5వ తేదీ

ప్లాస్టిక్‌ను ఉపయోగించకూడదని చెప్పే కార్యక్రమాలను పాఠశాలల్లో నిర్వహించడం, పర్యావరణ అనుకూల వస్తువులను వాడడం, ప్లాస్టిక్ వస్తువుల సంఖ్య నోట్ చేయడం, ప్లాస్టిక్ వాడకానికి వ్యతిరేకంగా పోస్టర్లు, జనపనార వస్తువుల వాడకం, పర్యావరణ అనుకూల అలవాట్లు పెంపొందించడం వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం.

12న నీటి ఆదాపై

ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల ఆధ్వర్యంలో పాఠశాలల్లో నీటి లీకేజీని అరికట్టడం, పైపుల లీకేజీని తనిఖీ చేయడం, నీటి స్వచ్ఛత పరీక్షల నిర్వహణ, నీటి సంరక్షణ ర్యాలీ, వర్షపు నీటి నిల్వ వ్యవస్థలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం.

13న విద్యుత్‌శక్తి ఆదాపై

విద్యుత్‌శాఖ అధికారుల ఆధ్వర్యంలో విద్యుత్‌శక్తి ఆదాపై కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో ఎనర్జీ సేవింగ్ యాక్టివిటీస్, ఎనర్జీ టీమ్, ఎకో క్లబ్ ఎనర్జీ టీమ్తో డ్యూటీ రోస్టర్, నాలెడ్జ్ బిల్డింగ్ సెషన్లు, పోస్టర్లు, బ్యానర్లు, ఇతర విజువల్ మెటీరియల్ క్రియేట్ చేయడం, డిస్‌ప్లే బోర్డులు పోస్టు చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టడం.

14న శుభ్రతపై..

పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో శుభ్రత, వ్యర్థాలను వేరు చేయడం, తరగతి గదుల్లో రెండు చెత్త కుండీల ఏర్పాటు, శానిటరీ వ్యర్థాలు, కంపోస్ట్ పిట్లు, వస్త్రాలు, బొమ్మలు వంటి వివరాలపై అవగాహన కల్పించడం, కమ్యూనిటీ సభ్యులతో ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించడం (సేంద్రియ వ్యర్థాలను వేరు చేయడం) వంటి కార్యక్రమాలు.

15న వ్యర్థాలను తగ్గించడం

పారిశుద్ధ్య సిబ్బంది ఆధ్వర్యంలో వ్యర్థాలను సేకరించడం, వ్యర్థాల వల్ల భూమికి కలిగే నష్ట ప్రభావంపై పిల్లలతో చర్చించడం వంటి కార్యక్రమాలు.

18న స్థిరమైన ఆహార వ్యవస్థపై

కిచెన్ గార్డెన్లను అభివృద్ధి చేయడం, ప్లాస్టిక్ సీసాలు మొదలైనవి అందుబాటులో ఉన్న పదార్థాలను ఉపయోగించడం, వ్యర్థాలతో పర్యావరణ అనుకూల ఎరువుల తయారీ, మొక్కల పెరుగుదల, ఉత్పత్తి రికార్డు నిర్వహించడం, పర్యావరణ ప్రయోజనాలను చర్చించడం వంటి కార్యక్రమాలను చేపట్టనున్నారు.


అన్ని పాఠశాలల్లో నిర్వహించాలి



పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని పాఠశాలల్లో ఉత్తర్వుల్లోని కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలి. షెడ్యూల్ ప్రకారం ఆయా తేదీల్లో ఆయా పాఠశాలల్లో కార్యక్రమాలను నిర్వహించాలి. ఈ విషయంలో ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు, ఆయా డిపార్టుమెంట్ అధికారులు సమన్వయంతో అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలి. ఎవరూ అశ్రద్ధ వహించొద్దు.

– డాక్టర్ వీ.శేఖర్, జిల్లా విద్యాశాఖాధికారి(డీఈఓ), తిరుపతి జిల్లా

విజయవంతం చేయాలి



పర్యావరణ చైతన్య కార్యక్రమాలను విజయవంతం చేయాలి. నీటి వృథాను అరికట్టడం, మొక్కలను నాటడం, విద్యుత్ ఆదా, వ్యర్థాలను పునర్వినియోగించడం వంటి కార్యక్రమాలలో అన్ని శాఖలతో పాటు, స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ ప్రేమికులు స్వచ్ఛందంగా అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలి.

– ఎ.సురేష్, కమ్యూనిటీ మొబలైజేషన్ ఆఫీసర్ (సీఎంఓ), సమగ్రశిక్ష, తిరుపతి జిల్లా

19న ఆరోగ్యకర జీవనశైలిని అడాప్ట్ చేయడం

ఆరోగ్యకరమైన జీవనశైలికి నేచర్ నాక్, ప్లాంటేషన్ డ్రైవ్, పర్యావరణ శాస్త్రం, చరిత్ర భౌగోళిక ఆచారాలు, సంప్రదాయాలను పరిశీలించడానికి సమీప గ్రామాల సందర్శనలు వంటి కార్యక్రమాలు చేపట్టడం.

కుప్పంలో బంద్ వాతావరణం



మూతపడిన దుకాణాలు

కుప్పం: సార్వత్రిక ఎన్నికల్లో కుప్పం నుంచి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రబాబు నాయుడు భారీ మెజారిటీతో విజయం సాధించారు. మంగళవారం ఎన్నికల కౌంటింగ్‌లో భాగంగా కుప్పం నియోజకవర్గంలో పోలీసుశాఖ 144 సెక్షన్ అమలు చేసింది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం నుంచే దుకాణాలను మూసివేయడంతో పట్టణంలోని వీధులు నిర్మానుష్యంగా మారాయి. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో కుప్పంలో బంద్ వాతావరణ తలపించింది. చంద్రబాబు 47,340 ఓట్ల మెజారిటీతో గెలుపొందడంతో టీడీపీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు.

క్లుప్తంగా

ఆగమోక్తంగా ప్రదోష నందిసేవ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం ఆగమోక్తంగా ప్రదోష నందిసేవ జరిగింది. ముందుగా ఆలయ అలంకార మండపంలో స్వామివారికి పలురకాల అభిషేక పూజలు, విశేష అలంకరణలు చేపట్టారు. ధూప, దీప నైవేద్యాలు సమర్పించి, ఆలయ ప్రాకారంలో ప్రదోష నంది సేవ నిర్వహించారు. భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.



ప్రదోష నందిసేవ



బంగారం :	
24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.74,330
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.6,657
వెండి:	
హోల్‌సేల్ ధర (కిలో)	రూ.91,200
రిటైల్ వెండి గ్రాము	రూ.93.20

బడి బస్సు భద్రమేనా?

తిరుపతి జిల్లాలో వారం రోజుల్లో బడిగంట మోగనుంది. విద్యార్థులంతా నూతనోత్సంతో పాఠశాలలు, కళాశాలలకు పరుగులు పెట్టేందుకు సంసిద్ధమవుతున్నారు. అయితే విద్యార్థులను తరలించే బస్సులు, వ్యానులు మాత్రం ఫిట్‌నెస్ చేయించుకోకుండా కనిపిస్తున్నాయి. సమరోత్సాహంతో దూసుకుపోవాల్సిన వాహనాలు బిక్క ముఖాలేసుకుని ఎదురు చూస్తున్నాయి.



- వారం రోజుల్లో తెరుచుకోనున్న పాఠశాలలు, కళాశాలలు
- కండీషన్ లేని వాహనాలే గతి
- 50శాతం వాహనాలకు కూడా ఫిట్‌నెస్ చేయించుకోని యాజమాన్యాలు
- ఫిట్‌నెస్ లేకుండా తిప్పితే జరిమానాతో పాటు సీజ్ చేస్తామంటున్న రవాణాశాఖ అధికారులు

తిరుపతి మంగళం: తిరుపతి జిల్లా పరిధిలోని తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి, సూళూరుపేట, గూడూరు నియోజకవర్గాల్లో సుమారు 950 పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయి. అందులో విద్యార్థులను తరలించేందుకు 1,150 వాహనాలకు పైగా ఉన్నాయి. పాఠశాలల ప్రారంభానికి ముందే ఆ వాహనాలు కండీషన్‌లో ఉండేలా మరమ్మతులు చేసి రవాణాశాఖ అధికారులచేత ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాల్సి ఉంది. అయితే ఇందులో కేవలం 50శాతం వాహనాలకు మాత్రమే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందినట్లు రవాణాశాఖ అధికారులు చెబుతున్నారు. కండీషన్ లేని వాహనాలు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండానే విద్యార్థులను తరలించేందుకు వివిధ యాజమాన్యాలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అలాంటి వాహనాలపై రవాణాశాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు.

కండీషన్ లేని వాహనాల్లోనే తరలింపు

విద్యార్థులను తరలించే వాహనాలు పూర్తి కండీషన్‌లో ఉన్నాయా లేదా?.. ఫస్ట్‌హెయిడ్ కిట్లు, వాహనాలకు చుట్టూ గ్రిల్స్, ఎమర్జెన్సీ డోర్, ఫైర్ నిర్మూల సిలిండర్స్, విద్యార్థులు వాహనంలోకి వెళ్లేందుకు అనువుగా మెట్లు ఉన్నాయోలేదో పరిశీలించాల్సి ఉంది. అయితే ఆయా పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు ఒకటి, రెండు వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొంది కండీషనలో లేని మిగిలిన వాహనాలలో విద్యార్థులను తరలించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రాణాలతో చెలగాటం

విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను తరలించే వాహనాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. కండీషన్ లేని వాహనాల్లోనే విద్యార్థులను తరలించి వారి ప్రాణాలతో చెలగాటమాడాలని చూస్తున్నాయి. ఫీజులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ విద్యార్థులను తరలించే వాహనాలకు ఫిట్‌నెస్ చేయించుకోవడంలో చూపడం లేదు. ఆయా పాఠశాలలు, కళాశాలల యాజమానులకు ఉన్న బస్సులు, వ్యానులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలంటే రూ.లక్షల్లో ఖర్చు పెట్టి వాటిని రిపేర్లు చేయించాల్సి ఉంటుంది. అయితే అందులో ఏ ఒక్కటో, రెండో రిపేరు చేయించి వాటికి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందుతున్నారు. ఆ సర్టిఫికెట్‌తోనే మిగిలిన బస్సులు, వ్యానులను తిప్పేస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. విద్యార్థులకు జరగరానిదేదైనా జరిగితే అందుకు బాధ్యులు కళాశాలల యాజమాన్యులదా..? లేక నిత్యం వాటిని పర్యవేక్షించాల్సిన రవాణాశాఖ అధికారులదా..? అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

ఫిట్‌నెస్ చేయించుకోకుంటే సీజ్ చేస్తాం

స్కూల్ బస్సులు, వ్యాన్లు ప్రతి ఒక్కటికీ ఫిట్‌నెస్ చేయించుకోవాలి. అలా చేయించుకోని వాహనాలకు జరిమానాలు విధించడంతో పాటు సీజ్ చేస్తాం. అందు కోసం స్పెషల్ డ్రైవ్ కూడా నిర్వహిస్తున్నాం. అందుకోసం ఇద్దరు మోటార్ హెవికల్ ఇన్‌స్పెక్టర్లను కేటాయించాం. తిరుపతి నగరంలోని ప్రధాన కూడళ్లతో పాటు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి కండీషన్ లేని వాహనాలను గుర్తించి వాటికి జరిమానాలు విధించడంతో పాటు సీజ్ చేస్తాం. కండీషన్ లేని వాహనాల్లో విద్యార్థులను తరలిస్తుంటే అలాంటి వాహనాలను గుర్తించి చర్యలు తీసుకుంటాం. కండీషన్ లేని వాహనాల్లో విద్యార్థులను తరలించే ఆయా పాఠశాలలు, కళాశాలల యాజమాన్యంపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

– ఆదినారాయణ, ఇన్‌చార్జ్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్

వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై టీడీపీ శ్రేణుల దాడి

ఏర్పేడు: మండలంలోని గోవిందవరం, వికృతమాల గ్రామాల్లో మంగళవారం వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై టీడీపీ శ్రేణులు దాడులు చేశారు. బాధితుల కథనం.. మంగళవారం ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జరుగుతుండగా టీడీపీ ఆధిక్యంలో ఉందని తెలుసుకున్న టీడీపీ శ్రేణులు విరుసుకుపడ్డారు. మండలంలోని గోవిందవరం గ్రామంలోని వైఎస్సార్‌సీపీకి చెందిన రవినాయుడుపై అదే గ్రామానికి చెందిన చలపతినాయుడు కత్తితో దాడి చేశారు. ఈ క్రమంలో రవినాయుడుకు గాయాలయ్యాయి. అలాగే వికృతమాల గ్రామంలోని వైఎస్సార్‌సీపీ నాయకుడు ఢిల్లీబాబు మంగళవారం ద్విచక్ర వాహనంపై తమ దుకాణం నుంచి ఇంటికి వెళుతుండగా అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు నీలవర్ణం, నాగరాజు అడ్డుకుని దాడి చేసి గాయపరిచారు. ఈ విషయాలపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితులు వాపోతున్నారు.

డివైడర్‌ను ఢీకొన్న కారు

– ఇద్దరి మృతి, మరో ఇద్దరికి గాయాలు



ప్రమాదంలో ధ్వంసమైన కారు

పూతలపట్టు : మండలంలోని కిచ్చన్నగారిపల్లె వద్ద మంగళవారం ఉదయం ఓ కారు డివైడర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందాడు. మరో ఇద్దరు గాయపడ్డారు. వివరాలు.. తమిళనాడు కలైకుర్చికి చెందిన బాలాజీ, భార్య షణ్ముఖప్రియ(31), కుమారుడు కవిన్ షణ్ముగం, డ్రైవర్ విఘ్నేష్(28) కారులో తిరుమల శ్రీవారి దర్శనానికి బయలుదేరారు. మార్గం మధ్యలో అతి వేగం కారణంగా కారు అదుపుతప్పడంతో ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రులను చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం కుటుంబీకులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన కాలభైరవస్వామికి మంగళవారం ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ముందుగా కాలభైరవస్వామి సన్నిధిని శుద్ధి చేశారు. అనంతరం అభిషేకాలు, ధూప, దీప నైవేద్య, హారతులు సమర్పించారు. తర్వాత కాలభైరవస్వామి ఉత్సమూర్తిని విశేషంగా అలంకరించి మహద్వారం నుంచి విజయస్థూపం వరకు వెళ్లి అక్కడి నుంచి ప్రదక్షిణగా తిరిగి ఆలయంలోకి వేంచేపు చేశారు. ఆలయ అధికారులు పాల్గొన్నారు.

చంద్రప్రభ వాహనంపై వేణుగోపాలుని విహారం

– భారీగా తరలివచ్చిన భక్తజనం

కార్వేటినగరం: రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం శ్రీవారు పశుపాలకుడైన శ్రీకృష్ణుని అలంకారంలో జీవకోటికి వెలుగును ప్రసాదించే దినకరుడిపై విహరించారు. రాత్రి చంద్ర ప్రభ వాహనంపై భక్తులను కటాక్షించారు. విశేష సేవల సందర్భంగా ఉదయం 5గంటలకు స్వామివారిని అర్చకులు సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యపూజలు పూర్తి చేశారు.అనంతరం వేణుగోపాలుని స్వర్ణాభరణాలు,సుగంధ పుష్పాలు, పట్టుపీతాంబరాలతో శ్రీకృష్ణునిగా అలంకరించి సూర్యప్రభ వాహనంపై కొలువుదీర్చారు. మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో ఊరేగించరు. పెద్దసంఖ్యలో భక్తులు స్వామివానికి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఉత్సవమూర్తికి అర్చకులు ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం 5.30 గంటలకు ఆలయ ఆవరణలోని మండపంలో స్వామివారిని కొలువుదీర్చి అన్నమయ్య సంకీర్తనలతో ఊంజల్‌సేవ నిర్వహించారు. రాత్రి 7 గంటలకు స్వామివారు చంద్రప్రభ వాహనాన్ని అధిరోహించి పుర వీధుల్లో గోవిందనామ స్మరణలు, భజనలు, కోలాటాలు, గ్రామీణ సంప్రదాయ వాయిద్యాల మధ్య ఊరేగారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో ఏఈఓ పార్థ సారథి, సూపరింటెండెంట్ సోముశేఖర్, ఆలయ అధికారి సురేష్‌కుమార్, షరాబ్ బాబుసురేష్, కంక ణ భట్టాచార్యులు నారాయణదాసరి, వేదపండితు లు గోపాలాచారి, తరుణ్‌కుమార్ పాల్గొన్నారు.



చంద్రప్రభపై విహరిస్తున్న స్వామివారు

నేడు రథోత్సవం

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు బుధవారం సంతాన వేణుగోపాలుడు ఉభయ దేవేరులతో రథంపై దర్శనమిస్తారు. ఉదయం 7.25 గంటల నుంచి 9.30 వరకు మాడవీధులు, మండపం వీధి, బజారువీధి, తూర్పు వీధి, బ్రాహ్మణ వీధుల్లో రథయాత్ర కొనసాగుతుందని ఆలయాధికారి సురేష్‌కుమార్ తెలిపారు. అదే విధంగా సాయంత్రం ఊంజల్‌సేవ, రాత్రికి స్వామి వారు అశ్వవాహనంపై గ్రామ వీధుల్లో ఊరేగుతారని వెల్లడించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

COACHING

■ మీ లక్ష్యం ప్రభుత్వ ఉద్యోగం అయితే... ఇంటర్ నుంచే Inter+IAS, Degree నుంచే Degree+IAS, B.Tech/Degree ఉంటే లేదా మీరు చదువుతున్న విద్యార్థులు అయినా సరే Exclusive IAS. మీ లక్ష్యం ఏదైనా UPSC/APPSC/SSC/Bank Jobs/Any Govt. Jobs. వెంటనే సంప్ర: Dr. Gindi's IAS Academy, ఎం.ఆర్.పల్లి సర్కిల్, తిరుపతి. Cont: 7815938388

DIRECT FINAL YEAR

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry 9381287629

Real Estate

FLATS FOR SALE

■ తిరుపతి మధురానగర్ (లీలామహల్ జంక్షన్) 7 హిల్స్ స్కూలు వెనుక శ్రీసాయి రెసిడెన్సీలో 2 BHK Flat for Sale. ఈ.ఫేసింగ్, 2nd ఫ్లోర్ Quality Construction, Fully Furnished, 1330 Sft, 53L (No Brokers). 9848781073, 9989483213.

■ Radhe Shyam Residency, Flat No.124, 3BHK, North Facing, 1st Floor, Karakambadi Road, Tirupati. ✆ 9441980827

PLOTS FOR SALE

■ నాయుడుపేటకి 4 K.M దూరంలో 120 ఎకరాల తక్షణమే గృహ నిర్మాణానికి అనువైన తుడా అప్రూవల్ ప్లాట్లు 1 Sqft 444/- ✆ 8328210044, 9177223100.

■ తిరుపతి జబడి కెజబర్ సమీపంలో NH 565కి 300 MTS దూరంలో వెంటనే గృహ నిర్మాణానికి అనుకూలం కేవలం 1 Sqft 500/- మాత్రమే.✆8328210044, 9177223100.

Wanted

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. తిరుపతిలో హాస్పిటల్స్, హోటల్స్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 9000-11000. భోజనము, రూము కలదు. సెల్: 8125223207, 7386263700

■ తిరుపతి, రేణిగుంట, పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర: 9393530335, 9246803657

■ తిరుపతిలోని ప్రముఖ గెస్ట్‌హౌస్ నందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. సంప్రదించండి సెల్: 93923 40888.

■ తిరుపతిలో ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు ఫీల్డ్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్స్ సూపర్‌వైజర్, వార్డ్ బాయ్స్, ఆయాలు కావలెను(8 గం. డ్యూటీ, వీక్లీ ఆఫ్). ✆ 9966134315, 9676284143.

■ వంట మనిషి కావలెను. తిరుపతిలో డాక్టర్ ఇంటిలో వంట చేయుటకు అనుభవం గల మహిళా వంట మనిషి కావలెను. సెల్: 9963360006

■ తిరుపతిలో ప్రముఖ ఫ్యాక్టరీలో పనిచేయుటకు 10 వరకు చదివిన 30 Yrs లోపు అబ్బాయిలు / అమ్మాయిలు మరియు డ్రైవర్ కావలెను. సంప్ర: 9000262278.

■ Wanted Male Course incharges, Marketing Vice Principals and Executives Qualification Any Degree Salary Upto: 20,000/- Location Tiupati. Contact: 9248733375

■ ఒంగోలు, చిత్తూరు, తిరుపతి జిల్లాలోని ప్రధాన పట్టణాలలో పనిచేయుటకు సేల్స్ ప్రమోషన్ సిబ్బంది కావలెను. అర్హత అనుభవం బట్టి తగిన జీతం కలదు. సంప్ర: ✆ 86888 21022.

■ కన్సల్టెన్సీకాదు VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీ/పు.ఆయా, నర్సులు, వంటచేయువారు, RMP&డాక్టర్స్ కావలెను. జీ.15000 - 40000,ఫ్రీ రూం+భోజనం. Hyd. 7993583999

■ ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రం హోం వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం 15-20 వేలు. కాల్/ వాట్సప్ చేయగలరు. సంప్ర. సెల్ : 95026 15217

■ ఒమేగాహోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్ ను, పిల్లలను చూసుకొనుటకు, వంట/ఇంటి పనికి వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 20K. Ph: 8977639622, 8977639663

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact
9705444178
9951602970

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే రేటు క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రగతి రథం



తిరుపతి సెంట్రల్ బస్టాండ్‌లో పర్యవేక్షిస్తున్న ఆర్టీసీ అధికారులు (ఫైల్)

- సెంట్రల్ బస్టాండ్‌లో విప్లవాత్మక మార్పులు
- ఒకే సముదాయంలో నాలుగు బస్టాండ్లు
- మూడు రాష్ట్రాల్లో ముఖ్యమైన ప్రాంతాలకు సర్వీసులు
- ప్రయాణికులకు సకల సౌకర్యాలు
- పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు



పల్లెవెలుగు బస్టాండ్

తిరుపతి అర్బన్: తిరుపతి సెంట్రల్ బస్టాండ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. గడిచిన నాలుగన్నరేళ్లలో ప్రయాణికులకు సకల సౌకర్యాలు సమకూర్చింది. దేశ విదేశాల నుంచి భక్తులు తిరుపతి–తిరుమలకు వచ్చిపోతున్న నేపథ్యంలో అభివృద్ధిపైనా ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఓ వైపు ప్రయాణికులకు సకల వసతులు కల్పిస్తూనే మరోవైపు రాబడిపై దృష్టి సారించింది. రాష్ట్రంలోని ముఖ్యమైన నగరాలు, పట్టణాలకే కాకుండా తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లోని ముఖ్యమైన అన్ని ప్రాంతాలకు ఆర్టీసీ సర్వీసులను ఏర్పాటు చేస్తోంది. దీంతో తిరుపతి జిల్లా ఆదాయం రోజుకు రూ.1.6 కోట్లుకు పెరిగింది. 2021–22లో రూ.526 కోట్లు, 2022–23లో రూ.578 కోట్లతో తిరుపతి జిల్లా రాబడిలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. 2023–24లో రూ.600 కోట్లతో మరోసారి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచేందుకు పోటీపడతోంది.

అదనపు రిజర్వేషన్ కౌంటర్లు

తిరుపతి సెంట్రల్ బస్టాండ్ పరిధిలోని శ్రీహరి బస్టాండ్‌లో మాత్రమే రిజర్వేషన్ కౌంటర్ ఉండేది. అయితే భక్తుల రద్దీ నేపథ్యంలో ఎక్కువ సమయంలో క్యూలైన్‌లో ఉండాల్సి వచ్చేది. శ్రీనివాస బస్టాండ్‌లో మూడు నెలల క్రితం మరో రిజర్వేషన్ కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంది.

అదనపు వసతులు

ప్రయాణికుల కోసం గతంలో 12 చోట్ల తాగునీటి కొళాయిలు ఉండేవి. ప్రస్తుతం 18 చోట్ల కొళాయిలను ఏర్పాటు చేశారు. గతంలో సాధారణ వాటర్ ఉండగా.. ప్రస్తుతం ఆర్వో వాటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రయాణికులు కూర్చోవడానికి 330 కుర్చీలు ఉంచగా.. ప్రస్తుతం ఆ సంఖ్యను 420 పెంచారు. మూతపడిన రెండు స్కూటర్ స్టాండ్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. గతంలో మరుగుదొడ్లు నాలుగుచోట్ల ఉండగా.. ప్రస్తుతం వాటిని ఆరు చోట్ల ఏర్పాటు చేశారు. గతంలో 280 ఫ్యాన్లు ఉండగా.. ప్రస్తుతం వాటిని 330కి పెంచారు. సీసీ కెమెరాలను పెంచడమే కాకుండా సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు చేపట్టారు. దుకాణాల్లో ఎమ్మార్పీకి సరుకులు విక్రయించేలా పెద్ద యుద్ధమే చేశారు. నాణ్యమైన భోజనం విక్రయించడానికి హోటల్స్‌పై చర్యలు చేపట్టారు.

90 శాతం దుకాణాలు అందుబాటులోకి

తిరుపతి సెంట్రల్ బస్టాండ్‌లో 140 దుకాణాలున్నాయి. నెలకు రూ.75 లక్షలు అద్దె రావాల్సి ఉంది. అయితే గతంలో 50శాతం దుకాణాలు ఖాళీగా ఉండేవి. ఏడాదికి ఒక్కసారి మాత్రమే ఖాళీ దుకాణాలకు టెండర్లు నిర్వహించేవారు. దీంతో 70 దుకాణాలు ఎప్పుడూ ఖాళీగా దర్శనమిచ్చేవి. దీంతో కేవలం రూ.30 లక్షల నుంచి రూ.40లక్షల ఆదాయం మాత్రమే వచ్చేది. ప్రస్తుతం ఖాళీగా ఉండే దుకాణాలకు ప్రతి నెలా టెండర్లు ఆహ్వానిస్తున్నారు. దీంతో 90 నుంచి 95శాతం దుకాణాలు అందుబాటులోకి వచ్చాయి. నెలకు రూ.80 లక్షల ఆదాయం సమకూరుతోంది.

తిరుపతి నుంచి ప్రత్యేక బస్సులు

తిరుపతి నుంచి మన రాష్ట్రంలో విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి, శ్రీశైలం, కర్నూల్, కడప, గుంటూరు, నెల్లూరు తదితర అన్ని ప్రాంతాలకు సర్వీసులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా పాండిచ్చేరికి సర్వీసులు నడుపుతున్నారు. తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైకి, కోయంబత్తూరు, తిరువణ్ణామలై, కంచి, శ్రీపురం, చిదంబరం, దిండి తదితర ప్రాంతాలకు, కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు, కృష్ణగిరి, హోసూరు, బళ్లారి, రాయదుర్గం తదితర ప్రాంతాలకు, తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ , వరంగల్, కరీంనగర్, ఖమ్మం, జగిత్యాల, మహబూబ్‌నగర్ ప్రాంతాలకు తిరుపతి నుంచి సర్వీసులు ఏర్పాటు చేశారు.

సర్వీసులు ఇలా

తిరుపతి సెంట్రల్ బస్టాండ్‌లో నాలుగు బస్టాండ్లు ఉన్నాయి. శ్రీహరి బస్టాండ్ నుంచి చెన్నైకి, పుత్తూరు, సత్యవేడు, శ్రీకాళహస్తి, విజయవాడ, నెల్లూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట తదితర ప్రాంతాలకు సర్వీసులు ఏర్పాటు చేశారు. శ్రీనివాస బస్టాండ్ నుంచి బెంగుళూరు, హైదరాబాద్, చిత్తూరు, మదనపల్లి, కాణిపాకం, శ్రీనివాస మంగాపురం ప్రాంతాలకు, ఏడు కొండల బస్టాండ్ నుంచి తిరుమల కొండకు, పల్లె వెలుగు బస్టాండ్ నుంచి అప్పలాయగుంట, పచ్చికాపలం తదితర గ్రామీణ ప్రాంతాలకు సర్వీసులను ఏర్పాటు చేశారు.

తిరుపతి నుంచి నడుస్తున్న సర్వీసులు

పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్‌లు, డీలక్స్, సూపర్‌లగ్జరీ, గరుడ, ఇంద్ర, అమరావతి, అమరావతి స్లీపర్, తిరుపతి సప్తగిరి తదితర సర్వీసులను ప్రయాణికులకు అందుబాటులో ఉంచారు.

తిరుపతి సెంట్రల్ బస్టాండ్

తిరుపతి సెంట్రల్ బస్టాండ్‌ను 1977లో శ్రీహరి బస్టాండ్ పేరుతో 10.87 ఎకరాల్లో 23 ప్లాట్‌ఫాంలతో ఏర్పాటు చేశారు.తర్వాత 1990లో ఏడుకొండల బస్టాండ్ పేరుతో 12 ప్లాట్‌ఫాంలతో తిరుమలకు వెళ్లే భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. అనంతరం 2004లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయంలో 21 ప్లాట్‌ఫాంలతో దీన్ని అప్‌గ్రేడ్ చేశారు. అలాగే 2012లో 8 ప్లాట్‌ఫాంలతో పల్లెవెలుగు పేరులో ప్రత్యేకంగా మరో బస్టాండ్‌ను ఏర్పాటు చేశారు.

అదనంగా కార్గో కౌంటర్లు

తిరుపతి సెంట్రల్ బస్టాండ్ పరిధిలోని శ్రీహరి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కార్గో సెంటర్‌లో రెండు కౌంటర్లు మాత్రమే ఉండేవి. అయితే వ్యాపారుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని మరో కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంది. అంతేకాకుండా కార్గో సరుకుల డోర్ డెలివరీని అందుబాటులోకి తీసుకొచ్చారు.



మెరుగైన సౌకర్యాలు



గతంతో పోల్చుకుంటే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నాం. మౌలిక వసతులపై ప్రత్యేక ఫోకస్ పెట్టాం. గతంలో నెలకు 100 ఫిర్యాదులు వచ్చేవి. ప్రస్తుతం నెలకు ఒకటిరెండుకు మించి రావడం లేదు. మరుగుదొడ్లు, తాగునీరు, పారిశుధ్యానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. ఖాళీగా ఉన్న అన్ని దుకాణాలు భర్తీ చేయడానికి కృషి చేస్తున్నాం. దీంతో రాబడి పెరుగుతోంది.

-రామచంద్రనాయుడు, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, తిరుపతి బస్టాండ్



బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సైకిల్ స్టాండ్



తాగునీటి కొళాయిలు



అదనపు డస్ట్‌బిన్స్